
నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
www.suryaa.com
## అన్నమయ్య
ఆదివారం 20 ఏప్రిల్ 2025 : పేజీలు 8



# ఈ-వ్యర్థాల సైక్లింగ్‌పై అవగాహన ర్యాలీ



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** సంపూర్ణ పరిణామం మే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని స్పెషల్ ఆఫీసర్ గుణశేఖర్ పిళ్లై ఆదేశించారు. శనివారం ఆయన స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా ఈ-వ్యర్థాలతో పాటు పనికిరాని ప్లాస్టిక్ వస్తువులను రీసైకిలింగ్ ద్వారా సంపూర్ణ పర్యావరణం సాధ్యమవుతుందని స్పెషలాఫీసర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలం లోని అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఈ-వ్యర్థాల రీ సైక్లింగ్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్లతోపాటు దుకాణాలలోని ఈ వ్యర్థాలను సేకరించాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా సచివాలయ పరిధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పారిశుద్ధ్యం పనుల్లో పాల్గొని భావితరాలకు పరిపూర్ణ పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనదేనన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్యం పాటించి పర్యావరణ పరిరక్షణకు సహకరిస్తానని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ అవగాహన ర్యాలీ ఎంపీడీవో కార్యాలయం నుండి క్రాస్ రోడ్ చేరుకొని మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ త్యాగరాజు, ఏవో థామస్ రాజా, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, ఏఈలు వినోద్, సుజాత, ఈసీ మహేష్, సీసీలు కత్తి నరసింహులు, రమణ ,టెక్నికల్ అసిస్టెంట్లు సుజాత, పుష్ప కుమారి, బాలగంగాధర్, భూదేవి కార్యదర్శులు సోమశేఖర్, రామకృష్ణ,టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, జనసేన మండల నాయకుడు ఎద్దుల నర్సింహులు, సిద్ధమ్మ, రామలక్ష్మమ్మ, ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ వేటా మల్లికార్జున, కాలా నారాయణ, సిద్ధమల్ రెడ్డి,జైపాల్ నాయుడు, వీరభద్ర, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో అందరూ భాగస్వాములు కావాలి : ఎంపీడీవో శివశంకర్



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పీలేరు ఎంపీడీవో శివశంకర్, గ్రామపంచాయతీ సానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని పీలేరు పంచాయతీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు సచివాలయంసిబ్బంది, అధికారులు, పంచాయతీ కార్మికులు, తో కలిసి పంచాయతీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలు పట్టణాలు పరిశుభ్రత ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు, పీలేరు రైతు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, నౌలాక్, ఈవోఆర్‌డి లతీఫ్ ఖాన్, సానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, జ్ఞాన శేఖర్, లతో కలిసి ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు.

# రేషన్ కార్డుకు ఈ కేవైసీ త్వరితగతిన పూర్తి చేయించండి

## -సిఎస్‌డిటి విజయ్ కుమార్ రెడ్డి

**కలికిరి మేజర్ న్యూస్ :** మండలంలోని రేషన్ కార్డుదారులు ప్రతి ఒక్కరు కూడా ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సిఎస్‌డిటి విజయ్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు రేషన్ షాప్ డీలర్లకు మరియు ఎండియు ఆపరేటర్లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఈనెల 30వ తారీఖు లోపల కార్డులో పెండింగ్ ఉన్న వారు ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. మండలంలో ఎండియు ఆపరేటర్లు రేషన్ కార్డ్ దారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి పంచదార, కందిపప్పులపై ఎటువంటి పరిస్థితుల్లోనూ అదనంగా రుసుము వసూలు చేయరాదని, నిబంధనలు అతిక్రమించి వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు, మరియు ఎండియూ ఆపరేటర్లు పాల్గొన్నారు.









# ప్లాస్టిక్ నిర్మూలిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

## -స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల ఎంపీడీవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నందలూరు పంచాయతీలో సర్పంచ్ మోడపోతుల సుభాషిని ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా నందలూరు గ్రామ పంచాయతీ లో ఎంపీడీవో రాధాకృష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ ఇ.వేస్ట్ అనే అంశంపైన ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో పంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి బస్టాండ్ నందు మానవహారం వారి ఏర్పడి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని స్లోగన్స్ వినిపించారు. నందలూరు సర్పంచ్ యం.సుభాషిణి,ఎంపిడిఓ రాధాకృష్ణన్, ఇ.ఒ.పి.ఆర్డీ. సునీల్ , పంచాయతీ రాజ్ డిఇ. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ,హైస్కూల్ హెడ్మాస్టర్ రౌఫ్‌బాషా, మోడపోతుల రాము మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది,డ్వాక్రా మహిళలకు, ఉపాధి సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన పంతులమ్మ ఎంఎన్ జయలక్ష్మి

- ఘనంగా పదవీ విరమణ,అభినందన సభ
- ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** విద్యాశాఖలో 34 సంవత్సరాల కాలంపాటు ఉపాధ్యాయురాలుగా ఎం.ఎన్.జయలక్ష్మి అందించిన సేవలు వెలకట్టలేనివని మదనపల్లి మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి కితాబునిచ్చారు. శనివారం స్థానిక నీరుగుట్టువారిపల్లి రామిరెడ్డి లేఅవుట్ నందు వివేకానంద మున్సిపల్ హైస్కూల్లో ఎంఎన్ జయలక్ష్మి పదవి విరమణ వీడ్కోలు సన్మాన అభినందన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.రెడ్డెప్ప అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు ప్రభాకర్ రెడ్డి,రాజగోపాల్,హోప్ హైస్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి,బిజెపి నాయకులు బండి ఆనంద్,విశ్రాంత ప్రొఫెసర్ శ్రీనివాసులు,విశ్రాంత ఉపాధ్యాయులు జె.రెడ్డప్పలు, వివేకానంద ఆశయం పౌండేషన్ గుంపు భానుప్రకాష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 12 సంవత్సరాల కాలం పాటు వివేకానంద మున్సిపల్ హైస్కూల్ నందు బయాలజీ టీచర్గా విశేష సేవలు అందించి పదవి విరమణ చేస్తున్న ఎంఎన్ జయలక్ష్మిని దుశ్శాలువ,పుష్ప గుచ్ఛం అందించి సన్మానించడం తోపాటు వారి సేవలను ప్రశంసించారు. అనంతరం ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జయలక్ష్మి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారి ఉజ్వల భవిష్యత్తుకు రాజ బాటలు వేసి



ఆదర్శ ఉపాధ్యాయులుగా చెరగని స్థానాన్ని పదిలం చేసుకున్నాం న్నారు. సంపూర్ణ అనుభవం గడించిన ఉపాధ్యాయులు పదవి విరమణ చేయడం బాధాకరమని,ఉద్యోగ రీత్యా అది తప్పదని పేర్కొన్నారు. వారి శేష జీవితం ఆరోగ్యంగా సంతోషంగా గడవాలని ఆకాంక్షించారు. పదవి విరమణ చేస్తున్న ఎం.ఎన్.జయలక్ష్మి మాట్లాడుతూ ఉద్యోగరీత్యా తాను 34 ఏళ్ళు మునిసిపాలిటీలో సేవలు అందించానని తెలిపారు. 1995 నుండి మదనపల్లిలోనే కొనసాగడం జరిగిందని గుర్తు చేశారు. తన వృత్తిధర్మాన్ని సమర్థవంతంగా నిర్వహించానని పేర్కొన్నారు. ఉద్యోగిగా నేడు పదవీ విరమణ చేయడం పట్ల ఎంతమాత్రం బాధ లేదన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులను ప్రయోజకులుగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో జయలక్ష్మి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ బాబు,డివి మురళీ మోహన్,షర్మిల,లలిత,సుబ్రహ్మణ్యం,వగళ్ళ రామచంద్రారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం,సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ ను సులభతరం చేయడం

## -రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఏప్రిల్ 30వ తేదీ నుండి చిట్వేల్ లో ప్రారంభం




**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇకమీదట నుంచి రిజిస్ట్రేషన్ సులభతరం చేయడానికి ఆన్లైన్ స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు సబ్ రిజిస్టర్ మారుతీ వరప్రసాద్ తెలియజేశారు ప్రజలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే దాదాపు సమస్యలు తీరినట్లేనని ప్రజల అభిప్రాయము సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వెళ్ళినప్పుడు ఎక్కువగా రద్దీ ఉండడం వలన చాలా ఇబ్బందులు పడేవారు కార్యాలయానికి వెళ్ళిన తరువాత సర్వర్ పని చేయకపోతే చాలా ఇబ్బందుల పడి తర్వాత రోజు మరల వెళ్లేవారని అలా కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ వెబ్సైట్లో స్లాట్ బుకింగ్ చేసుకున్నప్పుడు సంబంధిత రసీదు తీసుకొని తమకు ఏ డేటు టైము కేటాయించారు ఆ టయానికి సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళితే సమస్య తీరుతుందని రిజిస్ట్రేషన్ అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కూడా ఏప్రిల్ 30వ తేదీ నుండి స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతాయని చిట్వేలిరిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారి సబ్ రిజిస్టర్ మారుతి ప్రసాద్ వేశాడు కాబట్టి ప్రజలు ఈ విధానాన్ని ఉపయోగించుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిందని విజయవంతం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా పారదర్శక పరిపాలన అందించడానికి ఇలాంటి విప్లవాత్మక చర్యలు చేపడుతుందని ప్రజలు కూడా అందుకు సహకరించి ఆ పద్ధతిని వినియోగించుకోవాలి.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాల శాస్త్రీయ తొలగింపు పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

– ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా ఈ-వ్యర్థాల సేకరణ – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎలక్ట్రానిక్ వ్యర్థాల శాస్త్రీయ తొలగింపు పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా ఈ-వ్యర్థాల సేకరణ జరుగుతుందని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడం" అనే కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంద న్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడం అనే థీమ్తో అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. అన్ని రకాల వ్యర్థాల తొలగింపు పై ప్రజల్లో అవగాహన ఉండాలని, ముఖ్యంగా ఈ శతాబ్దంలో ఎక్కువగా ఉపయోగిస్తున్న ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాల శాస్త్రీయ తొలగింపు పై ప్రత్యేక అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వ్యర్థాల తొలగింపులో రెడ్యూస్, రియూస్, రీసైకిల్ అనే "ఆర్ఆర్ఆర్" సిద్ధాంతాన్ని ప్రజలందరూ అవలంబించుకోవాలన్నారు. అన్నమయ్య జిలాలోని 04 మున్సిపాలిటీలు మరియు పెద్ద పంచాయతీలలో ప్రతిరోజు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ జరుగుతుందన్నారు. మిగిలిన పంచాయతీలలో వారానికి ఒకసారి లేదా నెలకు ఒకసారి ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ జరుగుతుంద న్నారు. ఎలక్ట్రానిక్ వస్తువుల రీసైక్లింగ్ ద్వారా ఆదాయాన్ని సంపాదించొచ్చు అన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ పై ఎస్ హెచ్ జి గ్రూపులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని వారి ద్వారా ప్రజల దగ్గర నుండి ఈ-వ్యర్థాలను సేకరిస్తున్నామన్నారు. రాయచోటి మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన ఈ – వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రంలో ఈరోజు 170 కిలోల



ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరించబడ్డాయని ఈ సందర్భంగా తెలిపారు. సేకరించబడిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రైవేటు కంపెనీలకు అందించి రీసైకిలింగ్ చేయడం జరుగుతుం దన్నారు. అనంతరంర్యాలీలోపాల్గొన్నప్రజలు,అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛఆంధ్రప్రదేశ్నిర్మాణంలోఅందరం భాగస్వాములమోతామనిప్రతిజ్ఞచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటిఆర్డీవోశ్రీనివాస్, రాయచోటి మునిసిపల్ కమిషనర్ వాసు, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

– 30 మంది శస్త్రచికిత్సలకు ఎంపిక



**బి.కొత్తకోట,మేజర్న్యూస్** : వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం పెద్దతిప్పసముద్రం,ఆర్టీసీ బస్టాండ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా గుండె సంబంధిత వ్యాధులు,క్యాన్సర్,దీర్ఘకాలిక కీళ్లు మరియు ఎముకల నొప్పితో బాధపడుతున్న వారికి వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. దాదాపుగా 200 మందికి చికిత్స చేయగా ఇందులో వివిధ జబ్బులగల వారు 30 మందికి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని వైదేహి ఆసుపత్రి వైద్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్,జాయింట్ సెక్రటరీ మిండిగళ్ళు లక్ష్మణ్ సభ్యులు సూరి,రెడ్డిబాషా, అనిల్,రామాజులు,మరియు నాయకులు తలారి మంజునాథ్,గిరి స్వామి స్కూల్ కమిటీ చైర్మన్ నరసింహులు,పోలీస్ సిబ్బంది ఎస్.బావాజన్, ఏఎన్ఎంలు రామకృష్ణమ్మ,ఆశా వర్కర్స్ సులోచన, భూదేవి, శైలజ, శాంతకుమారి, పాల్గొన్నారు. మెడికల్క్యాంపుకు భోజనం వసతి క్యాంపు ఆర్గనైజషన్ ఎలిగంట్ హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ సూరి మరియు మమత శారీ సెంటర్ చరణ్ కల్పించడం జరిగింది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ మరియు ఆయుష్మాన్ భారత్పథకాలద్వారాఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించబడునున్నారు.

# సీతారాముల కళ్యాణం కమనీయం

సీతా రాముల కళ్యాణోత్సవం ,అన్నదానంలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణం గాలివీడు మార్గంలోని సందీప్ స్కూల్ దగ్గర శనివారం నాడు జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం మరియు అన్నదానం కార్యక్రమానికి షబ్బీర్ ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ సీతారాముల కరుణా కటాక్షాలుతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు, ఈసందర్భంగా ప్రసాద్ బాబుకి





పూలమాల వేసి కండువా కప్పి తీర్థప్రసాదాలు పూజారి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరికల రెడ్డన్న, ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ సహదేవ, ఎర్ర శివ, శివ, శ్రీనివాసులు, చలపతి, లక్ష్మీనారాయణ, బడిశెట్టి రవి, వాకా వాసు, మన్నేరు రామాంజనేయులు, బక్తాదులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలు

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, అమరావతి సృష్టికర్త, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కారయ్దర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో రైల్వేకోడూరు పట్టణంలోని తెలుగుదేశంపార్టీకార్యాలయంలోఉదయం9:30ని" లకు భారీ కేక్ కటింగ్చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## గంగాభవాని ఆలయంలో "మహాపూర్ణాహుతి"

**సిద్ధవటం మేజర్న్యూస్** : మాధవరం 1 గ్రామపంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారి 33 వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా రెండవ రోజు శనివారం అమ్మవారికి ఉదయం గణపతి హోమం రుద్రస్వాహాకారహోమం – లక్ష్మీసహస్రనామ హోమము– వాస్తు, సర్వతోభద్రమండల హోమములు – శ్రీసూక్త –సరస్వతీ అష్టోత్తర శతనామహోమం దుర్గా– సరస్వతీ సూక్త హోమములు – నవగ్రహ చండీహోమము – దేవి సూక్త హోమముశాంతిహోమము–దిగ్బలి కూష్మాండ బలి ప్రధానము. "మహాపూర్ణాహుతి" – కుంభాజల ప్రోక్షణం,మంగళ హారతి – మంత్రపుష్పం మహదాశీర్వచనము. పూజలు జరిగాయి. అనంతరం భారీగా అన్న సంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు కార్యక్రమంలో ఆలయ ట్రస్టు ఫ్యామిలీ ట్రస్ట్ అధ్యక్షుడు మాడా పెద్ద సుబ్బరాయుడు రామకృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# మిట్స్ కళాశాలలో ఘనంగా హెచ్.ఆర్ కనెక్ట్ – 2025

– ఉపాధి,కెరీర్ సంసిద్ధతపై విద్యార్థులకు ప్రముఖుల సలహాలు

**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని శిక్షణ మరియు ప్లేస్మెంట్ విభాగం వారు క్యాంపస్ను కార్పొరేట్ కు అనుసంధానించడం : నైపుణ్యాలు,మనస్తత్వం రేపటి కోసం కెరీర్లు అనే థీమ్తో శనివారం హెచ్.ఆర్ కనెక్ట్ – 2025ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రముఖ పరిశ్రమ నాయకులతో సన్నిహితంగా ఉండటానికి ఉపాధి కెరీర్ సంసిద్ధత యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యంపై అంతర్దృష్టులను పొందడానికి ఒక డైనమిక్ వేదికగా ఉపయోగపడిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంస్థల నుండి వచ్చిన గౌరవనీయమైనవక్తలు పాల్గొన్నారు. వారు పరిశ్రమ అంచనాలు,నైపుణ్య అభివృద్ధి యొక్క ప్రాముఖ్యత భవిష్యత్తు కెరీర్లకు సరైన మనస్త త్వాన్ని నిర్మించడంపై తమ ఆలోచనలు విద్యా ర్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ గోల్కొండ, వైస్ ప్రెసిడెంట్ – హెచ్ఆర్ బీపీ కంట్రోల్స్,





డేటాసెంటర్స్ లిమిటెడ్,వి.ఎస్.ఎస్ పవన్కుమార్, రిక్రూట్మెంట్ మేనేజర్ – లీడర్షిప్ హైరింగ్, ఎవోక్ టెక్నాలజీస్,డాక్టర్ లక్ష్మణ్ కుమార్ కొడుపాక,సీనియర్ డైరెక్టర్ – టాలెంట్ అక్వి జిషన్, సదర్లాండ్,వసుమతి అద్వాంత్, సీని యర్ మేనేజర్ – హెచ్ఆర్, ఆల్టిర్ కిషోర్ కేడీవీ ఎన్,హెచ్.ఆర్ మేనేజర్,ఎన్విజన్ ఫైనాన్షియల్ సిస్టంలు పాల్గొన్నారు. వారి ఇంటరాక్టివ్ సెషన్లు విద్యార్థులకు కెరీర్ప్లానింగ్,కార్పొరేట్ అంచనాలు రేపటి ఉద్యోగ మార్కెట్లో విజయానికి అవసరమైన ఉద్భవిస్తున్న నైపుణ్యాలపై వాస్తవ ప్రపంచ దృక్పథా లను అందించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులుఅధ్యాపక సభ్యులు పాల్గొన్నారు. వారు అనుభవజ్ఞులైన హెచ్.ఆర్ నిపుణులతో నేరుగా కనెక్ట్ అయ్యేఅవకాశాన్నిఅభినందించారు. వృత్తి పరమైన ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన సామర్థ్యాలతో విద్యా ర్థులను సన్నద్ధం చేయడంలో మిట్స్కళాశాలయొక్కనిబద్ధతను వారుఅభినం దించారు. కార్యక్రమంలోఈవెంట్కో–ఆర్డినేటర్ దస్తగిరిబాషా,ప్లేసెమెంట్ఆఫీసర్ ద్రుపద్ వర్మ, జయచంద్ర,ప్రవీణ్,సోమేశ్కుమార్,సమీర్ పాల్గొన్నారు.

# రైతు పక్షాన కూటమి ప్రభుత్వం

**మండుటెండలో దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించిన చమర్తి - నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందిస్తాం**





**రాజంపేట, మేజర్ న్యూస్ :** అకాల గాలి వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం అందించి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడుతుందనీ రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజుతెలియజేశారు. శనివారంకొల్లావారిపల్లెలో దెబ్బ తిన్న పంట పొలాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదని, రైతులకు అందించే నష్టపరిహారం ప్రభుత్వాదేశాల ప్రకారం అందుతుందని, అలాగే ఇన్సూరెన్స్ కూడా త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని, కూటమి ప్రభుత్వంలో ప్రతి రైతు తల ఎత్తుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. చేతికొచ్చిన బిడ్డను కోల్పోతే తల్లిదండ్రులకు ఎంత బాధ కలుగుతుందో చేతికి వచ్చిన పంట నేలపాలైతే రైతుకు అంతే బాధ కలుగుతుందని, అటువంటి రైతు బాధ తెలిసిన ప్రభుత్వం రాష్ట్రంలో ఉమ్మడి ఎన్ డి ఏ ప్రభుత్వం ఉందని, కావున నష్టపోయిన ప్రతి రైతు వెంటనే కోలుకునేలా ప్రభుత్వం నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తాహసిల్దార్ పీర్ మున్ని అగ్రికల్చర్ అధికారి హెచ్ ఓ, గ్రామ సచివాలయ అధికారులు ముఖ్యంగా రైతులు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు ఆయన వెంట పాల్గొన్నారు.



## బత్యాల చేతుల మీదుగా ఎస్టీ కాలనీలో దేవాలయ ప్రారంభోత్సవం

**సొంత నిధులతో 80వ దేవాలయం నిర్మించిన బత్యాల - ధన్యవాదాలు తెలియజేసిన గ్రామస్తులు**



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలం తిమ్మాయిపాలెం ఎస్టీ కాలనీలో గ్రామస్తులు కోరిక మేరకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు సొంత నిధులతో నూతనంగా 80వ దేవాలయ నిర్మాణాన్ని పూర్తిచేసి శనివారం నాడు దిగ్విజయంగా గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి రామాలయాన్ని ప్రారంభించారు. ఈ 80వ దేవాలయం పనులు ఆలస్యం అవడంతో ఓబులవారిపల్లి మండలం వై.కోట గ్రామ పంచాయతీ తిరుగుడుపల్లి హరిజనవాడలో నిర్మించిన 81వ దేవాలయం పనులు ముందుగా పూర్తయిపోవడంతో 80వ దేవాలయం కంటే 81వ దేవాలయం ముందుగా ప్రారంభించడం జరిగింది. ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బత్యాల ని గ్రామస్తులు మేళతాలలతో పూలు చల్లుతూ బాణాసంచా పేలుస్తూ శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



## పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి

**పోతుగుంట రమేష్ నాయుడు**



**రాజంపేట, మేజర్ న్యూస్:** పశ్చిమబెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించడం పేరుతో బెంగాల్ మొత్తం హింసాకాండలో కాలిపోతున్న తీరు, హిందువులను హింసిస్తున్న తీరు, జాతి వ్యతిరేక, హిందూ వ్యతిరేక శక్తులకు తమ కుట్రలను ఎటువంటి అడ్డంకులులేకుండా అమలు చేయడానికి స్వేచ్ఛ ఇస్తున్న తీరు చూస్తే బెంగాల్‌లో పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని స్పష్టమవుతోంది. ముర్షిదాబాద్‌లో ప్రారంభమైన ఈ భయంకరమైన హింస ఇప్పుడు బెంగాల్ అంతటా వ్యాపించిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అల్లర్ల ముందు నిస్తేజంగా మారడమే కాకుండా, చాలా చోట్ల వారికి సహాయకుడిగా లేదాప్రేరేపకుడిగా మారిందనీ, పరిస్థితి అదుపు తప్పకముందే, కేంద్ర ప్రభుత్వం పరిపాలనను తన చేతుల్లోకి తీసు కోవాలి దేశ వ్యతిరేక హిందూ వ్యతిరేక శక్తులు వారి దుశ్చర్యలకు కఠినంగా శిక్షించబడేలా చూసుకోవాలన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, దీని అర్థం వక్ఫ్ కేవలం ఒక సాకు మాత్రమేబీ ముర్షిదాబాద్‌ను హిందూరహితంగా మార్చడమే అసలు లక్ష్యం అని , ఈ మతోన్మాద జిహాదీముఠా 200కి పైగా హిందువుల ఇళ్ళు మరియు వాణిజ్య దుకాణాలను దోచుకుని, తగలబెట్టిందని ,వందలాది మంది హిందువులను తీవ్రంగా గాయపరిచిందని ముగ్గురు పౌరులను దారుణంగా చంపిందని, డజన్ల కొద్దీ మహిళలకూడా అత్యాచారానికి గురయ్యారనీ ,ఫలితంగా, 500కి పైగా హిందూ కుటుంబాలు ముర్షిదాబాద్ నుండి పారిపోవలసి వచ్చిందన్నారు. నేడు ఈ హింస ముర్షిదాబాద్ నుండి మొత్తం బెంగాల్ వరకు వ్యాపిస్తోంది. ఇప్పుడు ఇది బెంగాల్‌కే పరిమితం కాదు కాబట్టి దేశ ప్రజలు వీటిని కోరుతున్నారు: 1. బెంగాల్‌లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలి. 2. బెంగాల్ హింసను ఎన్ఐఏ దర్యాప్తు చేసి, దోషులను వెంటనేశిక్షించాలి. 3. బెంగాల్‌లో శాంతి భద్రతల నియంత్రణను కేంద్ర భద్రతా దళాలకు అప్పగించాలి. 4. బంగ్లాదేశ్ ,రోహింగ్యా చొరబాటుదారులనుగుర్తించివారిని బహిష్కరించాలి. బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య 450కిలోమీటర్ల సరిహద్దులో మమతా బెనర్జీ ఆపివేసిన వైర్లు వేసే పనిని వెంటనే ప్రారంభించాలి. దేశ సార్వభౌమత్వాన్ని మరియు మత సామరస్యాన్ని కాపాడుకోవడానికి రాష్ట్రపతి చేస్తారని విశ్వసిస్తున్నానన్నారు.

## ఆరోగ్యాంధ్ర కావాలంటే స్వచ్ఛ్ ఆంధ్ర పాటించాల్సిందే



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామపంచాయతీ మండల పరిషత్ కార్యాలయం పుల్లంపేట నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వేస్ట్ అనే అంశంపై ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేపట్టడం జరిగింది. తదనంతరం గ్రామపంచాయతీలలో ఉన్న చెత్త డిబ్బలను తొలగించడం జరిగింది. ప్రజలకు అవగాహన కల్పించి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి వై. శ్రీధర్ రెడ్డి, పుల్లంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, విస్తరణాధికారి మరియు పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, టీచర్లు, డ్వాక్రా సభ్యులు పాల్గొనడం జరిగినది.



## స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర రాజంపేట ఆరోగ్యాంధ్రనే లక్ష్యం

**రాజంపేటలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీలో పాల్గొన్న చమర్తి జగన్మోహన్ రాజు**



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ్ ఆంధ్ర పాటిస్తే ఆరోగ్యాంధ్ర సాధ్యమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్ఎస్ రోడ్డు మీదుగా స్వచ్ఛ్ ఆంధ్ర ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచంద్రా చేపడితే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని,అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి శనివారం స్వచంద్రా స్వర్ణాంధ్ర ఆరోగ్యాంధ్ర ప్రత్యేక కార్యక్రమం చేపడుతుందని,ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని అనుసరించి ,పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు.




## పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**నందలూరు, మేజర్‌న్యూస్ :** పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నందలూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. శనివారం నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా రైల్వే స్టేషన్ బస్టాండ్ ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా పరిశుభ్రత మన అందరి బాధ్యత. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ వ్యర్థాల వాడకం తగ్గించాలని నినాదాలు చేశారు . అనంతరం మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీఅధికారప్రతినిధికానకుర్తి వెంకటయ్య సచివాలయం 2కార్యదర్శి వెంకటరమణ వెల్ఫేర్ చంద్రశేఖర్ ఇంజనీర్ రామాంజనేయులు క్లర్క్ నరసింహులు వెలుగు సిసి రామ్మోహన్‌డ్వాక్రామహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షానికి నేలకొరిగిన అరటిపంట,బొప్పాయి,వరి పంటలు





**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** మండలంలోని చింతరాజుపల్లి గ్రామం - పంచాయతీలో రైతులు సాగుచేసిన అరటి, బొప్పాయి, కర్బుజా, దోస వరి, పసుపు, పంటలు దాదాపు 90 ఎకరాలు దాకా అకాల వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నాయని పంట చేతికిందే సమయంలో వరుణ దేవుడు పుణ్యమా అంటూ తీవ్రంగా నష్టపోయామని



ఆయా గ్రామపంచాయతీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పంటలు సాగు చేసేందుకు ఒక ఎకరానికి లక్ష రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని పంట పూర్త యింటే 5 లక్షల రూపాయలు ఆదాయం వచ్చేదిని వర్షం కారణంగా పూర్తిగా నష్టపోయామని జిల్లా స్థాయి అధికారులు మా పంట పొలాలను పరిశీలించి నష్ట పరిహారం అందించాలని మమ్ములను ఆదుకోవాలని లేకపోతే ఆత్మహత్య శరణమని రైతులు వాపోతున్నారు పొలాల వద్దకు వచ్చి పంటను చూస్తే రైతుల కన్నీళ్లు ఆగడం లేదనిఅకాల వర్షం మమ్ములను అప్పులపాలు చేసిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం

– స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం – నిమ్మనపల్లె వైసీపీ నాయకులకు నిస్సార్ అహమ్మద్ సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని వైకాపా మదనపల్లె నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ స్పష్టం చేశారు. శనివారం మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మదనపల్లె నియోజకవర్గం, నిమ్మనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నాయకులు సమన్వయకర్త నిస్సార్ అహమ్మదును మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా నిస్సార్ అహమ్మదుకు పూలమాలలు వేసి,పూల బోకేలు అందించి దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడే నిమ్మనపల్లె మండల నాయకులు కష్ట సమయంలో పార్టీని అంటిపెట్టుకుని వున్నారని వారికి ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించి అండగా వుంటానని హామీ ఇచ్చారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో అందరూ సమిష్టిగా పనిచేసి ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుని జగనన్నకు కానుకగా ఇద్దామన్నారు. అనంతరం నిమ్మనపల్లె మండల నాయకులు మాట్లాడుతూ కమిటీలలో స్థానం కల్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు పి.వి.మిథున్ రెడ్డి, మదనపల్లె నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,పార్టీ పెద్దలకు తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తమకుఅప్పగించినపదవులకున్యాయంచేస్తామని ప్రకటించారు. మదనపల్లె నియోజకవర్గంలో వైకాపా జెండాను ఎగురువేస్తామని,నిస్సార్అహమ్మదునుఎమ్మెల్యేగాగెలిపించుకుంటామనిస్పష్టం చేశారు. ఈసమావేశంలోమండలఅధ్యక్షులుశ్రీనివాసుల రెడ్డి, ఉపాధ్యక్షుడు డవ్ నాగరాజ,బూత్ కమిటీ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ యోగానంద రెడ్డి,కార్యదర్శి ఖాదర్ బాషా,ఉపాధ్యక్షుడు రాజగోపాల్,రైతువిభాగఅధ్యక్షుడువిజయ్ భాస్కర్ రెడ్డి (బాబు),విద్యార్థి విభాగంప్రశాంత్,కో–ఆప్షన్‌సభ్యురాలు శారద రెడ్డి,నాగమణి,బిసి సెల్ రమేష్‌బాబు,రామయ్య,చేనేతవిభాగంరెడ్డి ప్రసాద్,భాస్కర్ పాల్గొన్నారు.

# పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమం




**పీలేరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా, శనివారం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వి.జి. నటరాజన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులలో స్వచ్ఛత పట్ల అవగాహన పెంపొందించేందుకు పలు సాంస్కృతిక, సాహిత్య అంశాలను కలగలిపిన పోటీలు నిర్వహించబడ్డాయి. వాటిలో ప్రతిజ్ఞా స్వీకారం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, క్విజ్ మరియు గ్రూప్ డిస్కషన్లు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం పట్టణ ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించబడింది. విద్యార్థులు చేతపట్టుకుని మానవహారం ఏర్పాటు చేసి ప్రజలలో పరిశుభ్రతపై చైతన్యం కలిగించారు. ర్యాలీ చివరగా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి చేరుకుని మానవహారం వేసి, సందేశాత్మక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి–1 వై.లోకేశ్వర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి–2 బి.పద్మావతి, ఉపాధ్యాయులుయర్రయ్య,రాజన్న,శివకుమార్,మురళి,గౌస్, షరీఫున్నిషాతదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు డా. వి.జి. నటరాజన్'స్వచ్ఛఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' లక్ష్యాలు, ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యత పెరిగే అవకాశముందని వారు పేర్కొన్నారు.

# గండ్ర వారి నూతన గృహ ప్రవేశమునకు హాజరైన చమర్తి



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** శనివారం డిబి ఎన్ పల్లెకు చెందిన గండ్ర ఆదినారాయణ నాయుడు యశోదమ్మ ల ఆహ్వానం మేరకు నూతన స్వగృహ గృహప్రవేశమునకు రాజంపేట అన్నమయ్య టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు హాజరయ్యారు. అనంతరం వారి ఇంటిదగ్గరఏర్పాటుచేసిన సత్యనారాయణ స్వామి వారి ఆశీర్వాదం తీసుకొని వారిచ్చిన చందన తాంబూలాలను స్వీకరించారు. అనంతరం వారిచ్చిన తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కమ్మ సంఘం అధ్యక్షుడుశివనారాయణ చౌదరి, బాపనయ్య నాయుడు, పోలి చెరువుప్రెసిడెంట్‌నాగేశ్వర్‌నాయుడు, దివాకర్‌నాయుడు,ముల్లగోరిసుబ్రహ్మణ్యం నాయుడు,సుబ్రహ్మణ్యం నాయుడు, రవి నాయుడు, తెలుగు యువత నాయకులు పాండురాజు, ఆనంద్,సతీష్‌రాజు, సిద్ధిక్, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో స్కూల్ డే



**రాజంపేట, మేజర్‌న్యూస్:** పండుగ వాతావరణంలో స్కూల్ డే జరగడం సంతోషంగా ఉందని కొత్త బోయినపల్లె ఎస్.జె. యస్.యం జిల్లా పరిషత్ హెడ్ మాస్టర్ భారతి అన్నారు. శనివారం రాజంపేట మండలం కొత్త బోయినపల్లి హై స్కూల్‌లో స్కూల్ డే నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాల ముగింపులో బాల బాలికలు విద్యా బోధనలో పాటూ ఇతర అంశాలలో ప్రతిభా పాటవాలుచూపించడంఅభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా క్లాస్ ఫస్ట్‌లో నిలిచినబాలబాలికలకుబహుమతులుఅం దజేశారు. ఈసందర్భంగా బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టు కున్నాయి ఉపాధ్యాయులుటి.యం.డి.షఫీ,శారద, శ్రీలత, పి .జనార్ధన్, దండు సుబ్బారెడ్డి, కె.వి. రమణ నాయుడు, యన్. అమరావతి,ఏ.శివ ప్రసాద్,యస్. ప్రభాకర్ రావు,మజ్జారి చెన్నకేశవులు,పి.యల్. యన్. వి.ప్రసాద్ రావు, పి.డి.యం.ఈశ్వర్‌నాయక్,పి.విజయ బాస్కర్,యం.రెడ్డిబాబు,బి.శేషగిరి,దార్లశ్రీనివా సులుఆచారి,రాధాకృష్ణ,ప్రశాంత్ పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించిన హిందూ సంఘాలు

**రాయచోటి, మేజర్ న్యూస్ :** పశ్చిమబెంగాల్లో హైందవులు మీద జరుగుతున్నటువంటి దాడులుకు నిరసన కార్యక్రమంలో భాగంగా ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని, ప్రాంత సూచన మేరకు, విశ్వహిందూ పరిషత్తు, భజరంగ్దళ్,బి.జె.పిసభ్యులు కలసి, శనివారం అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కి మెమోరాండం సమర్పిచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో కావాలనే హిందువులపై దాడులు జరుగుతున్నాయని , దాడులను ప్రతిఘటిం చలేని చేతకాని ప్రభుత్వం ఆ రాష్ట్రంలో ఉందని, అందుకే వెంటనే చేతకాని ప్రభుత్వాన్ని తొలగించి పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలని వారు డిమాండ్ చేశారు.



సూర్య
www.suryaa.com

ఆదివారం
20 ఏప్రిల్ 2025

## చెట్లను కాపాడండి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించండి

ఇంచార్జ్ రేంజ్ అధికారి బాలసుబ్రమణ్యం





**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాలని ఇంచార్జ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి సుబ్రహ్మణ్యం తెలియజేశారు మండల కేంద్రమైన ఒంటిమిట్ట అటవీశాఖ కార్యాలయంలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో చెత్త చెదరని తొలగించి వాటిని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగు నాయక్, సెక్షన్ ఆఫీసర్ బ్రహ్మయ్య అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛ దివస్ ప్రోగ్రాం పై అవగాహన ర్యాలీ




**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని,18 గ్రామపంచాయతీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ ప్రోగ్రాం పై గ్రామాల పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండ్ కూడలి నుండి పోలీస్ లైన్, బ్రాహ్మణ వీధి దిగువపేట ప్రాంతాలలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ పై ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మనము బాధ్యత వహించి స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు గ్రామాల్లో మరింత బలపడే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో సుజాత, మండల విస్తరణ అధికారి మహాతాబ్ యాస్మిన్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేష్, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది అంగన్వాడి వర్కర్లు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందేందుకు ఆన్లైన్లో దరఖాస్తు

**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని ఎస్సీ లబ్ధిదారులకు 2025, 26 సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పలు విసుల్ల ప్రతిపాదికన ఆర్థిక చేయూత రుణాలు అందించుటకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగిందని దీని ప్రకారం ఆన్లైన్లో రిజిస్టర్ ప్రక్రియ అవుతున్నాయని ఇందులో మెడికల్ ల్యాబ్, మెడికల్ షాప్, ఎలక్ట్రికల్ బ్యాటరీ చార్జింగ్ యూనిట్, ఎలక్ట్రిక్ ఆటో ప్యాసింజర్ కార్, గూడ్స్ ట్రక్, తదితర వాహనాలు తదితర యూనిట్ ద్వారా అవకాశం కల్పించడం జరుగు తుందని ఎంపీడీవో తెలిపారు వివిధ రకాల లోన్లు మంజూరయ్యేందుకు వెబ్సైట్ ఆన్లైన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు

## అట్టహాసంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం పంచాయతీ కార్యదర్శి సుధాకర్ అట్టహాసంగా నిర్వహించారు సచివాలయం సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు తో స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఇంటి ఆవరణలో వచ్చిని చెట్లను నాటి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలన్నారుగ్రామాలలోతాగునీటి సమస్య ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలనిఆ సమస్యను పరిష్కరించే దిశగా ముందుకువెళ్లామనిపేర్కొన్నారు చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేసి అపరిశుభ్రం చేయరాదని చెత్తను నిర్మించిన ప్రదేశాల్లోనే తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి వేయాలన్నారు మీ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడేమంచిఆరోగ్యం లభిస్తుందని తెలిపారుకార్యక్రమంలోపంచాయతీ సర్పంచ్ సుజాత, గ్రీన్ అంబాసిడర్లు




# అన్నిరకాల భవన నిర్మాణ పరికరాలకు హ్యాపీ కన్సల్టెన్సీ

– మదనపల్లెలో ఘనంగా ప్రారంభమైన సేవలు – నిర్వాహకులు టి.యస్.నరసయ్య,ముఖ్య అతిథి పవన్ తేజ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భవన నిర్మాణ రంగానికి సంబంధించిన అన్ని అవరాలను తీర్చే కేంద్రమే హ్యాపి కన్సల్టెన్సీ అని ముఖ్య అతిథి తోట పవన్ తేజలు పేర్కొన్నారు.శనివారం రామారావు కాలనీ ఆటో స్టాండ్ వద్ద హ్యాపి కన్సల్టెన్సీని పవన్ తేజ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ నిర్మాణ రంగానికి కావాల్సిన అన్ని రకాల సైజుల మట్టి ఇటుకలు లిఫ్ట్ ఇటుకలు జిప్స్ సిమెంట్ ఇటుకలు, వెయిట్లెస్ ఇటుకలు,రాతి ఇటుక దిమ్మెలు,గునాది రాయి,బండరాయి,పిచ్చిరాయి,బెంజి రాయి,కాంపౌండ్ వాల్,సైజురాయి కాంపౌండు వాలుకు నేచరల్ రాతి ప్లేట్లు,కాంపౌండు వాలుకు ఇసుక కమ్మీ,సిమెంటుతో తయారైన ఇటుక దిమ్మెలు, పార్కింగుకు మందమైన సిమెంట్ రాతి ఇటుకలు, ఇసుక, కంకర, సిమెంట్,కంకర పొడి,మిక్సింగ్ డస్ట్ కంకర,మొరుము మట్టి, ఎర్రమట్టి,వెంచర్ల మెటీరి యల్స్‌నుబిల్డింగ్స్,అపార్ట్మెంట్లు నిర్మాణాలకు అవసరాన్ని బట్టి సరఫరా చేయబడునన్నారు.అనంతరం కన్సల్టెన్సీ నిర్వాహకులు టి.యస్.నరసయ్య మాట్లాడుతూ ప్రైవేటు,ప్రభుత్వ కాంట్రాక్టర్లకు,మెటీరియల్స్ ట్రాక్టర్లతో,టిప్పర్లతో సకాలంలో సప్లయ్ చేస్తానని తెలిపారు.ఇంటి పైకప్పు డిజైన్ పెంకులు,టేకు,ప్లాస్టిక్,వేప దాలబందరాలు,కిటికీలు,కంప్యూటర్‌డిజైన్లతో సప్లయ్ చేయబడునని, పనిముట్లు,జె.సి.బిలుబాడుగకుఇవ్వబడునని పేర్కొన్నారు.కావున హ్యాపి కన్సల్టెన్సీ హబ్ సేవలను మదనపల్లి పట్టణ పరిసర ప్రాంత భవన నిర్మాణదారులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

– మదనపల్లె డి.యస్.పి ఎస్.మహేంద్ర ఆకాంక్ష – విశ్వం డిగ్రీ కళాశాలలో అట్టహాసంగా లుమోర – 2కె25 వేడుకలు






**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే మంచి ఫలితాలను సాధిస్తారని మదనపల్లె డి.యస్.పి ఎస్.మహేంద్ర అన్నారు.శనివారం కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలోని విశ్వం డిగ్రీ కళాశాలలో లుమోర–2కె25 వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత ఫలితాలను సాధిస్తారన్నారు.చదువులతోపాటూ సాంకేతిక నైపుణ్యం పెంచుకోవాలని,సోషియల్ మీడియా ప్రభావానికి దూరంగా ఉంటూ కమ్యూనికేషన్ స్కిల్స్,టెక్నాలజి స్కిల్స్ పెంచుకోవాలన్నారు. దేశాభివృద్ధికి యువత పాత్ర కీలకమన్నారు.అనంతరం చైర్మన్ మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను చేరాలని,కళాశాలలో ఇంకా కొత్త కోర్సులను ప్రారంభిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ సి.రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే కళాశాలకు వెన్నెముక వంటి వారని,విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని అభిలషించారు.ఈ విద్యా సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు,ఆటలలో ప్రథమ,ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మలిపెద్ది బయ్యారెడ్డి,కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వరయ్య,రొస్లిన్ ప్రియ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణకు జాగ్రత్త వహించండి : డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని చలమారెడ్డికొట్టాలుపల్లెగ్రామంలో శనివారం 104 వైద్య సేవలు అందించి వడదెబ్బ నివారణ కొరకై పలు సలహాలు సూచనలు అందించామని పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనివాసుల రెడ్డి శనివారం మాట్లాడుతూ104వైద్యసేవలో భాగంగా చలమారెడ్డి పల్లె గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి అధిక ఉష్ణోగ్రత తీవ్రత వల్ల వడదెబ్బ నివారణకొరకుమంచినీరు,కొబ్బరి బోండాలు, శీతల పానీయాలు, మజ్జిగ, ఎక్కువ శాతం తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలు పనులు చేసేటప్పుడు వడదెబ్బ నివారణ కొరకై ఓఆర్ఎస్ ప్యాకెట్లు మంచినీరు ఎక్కువ శాతం తీసుకుని జాగ్రత్త వహించాలని అన్నారు దీర్ఘకాలిక వ్యాధుల పేషెంట్లను గుర్తించి మందు బిళ్ళలు అందించామని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# విజయ గణపతి, జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహాల ఆవిష్కరణ

నందలూరు,మేజర్ న్యూస్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలో నూతనంగా ప్రతిష్టింపబడిన విజయ గణపతి, జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహాలను శనివారం ఆవిష్కరించారు.పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోని బాలబాలికలకు చదువులలో మంచి విజయాలను ప్రసాదించాలని కోరుతూ విజయ గణపతిని, జ్ఞానానికి ప్రతీక అయిన జ్ఞాన సరస్వతి దేవిని ఇక్కడ నెలకొల్పారు.శిల్పి ఆనందచారి రాజేశ్వరి దంపతులు విజయ గణపతి విగ్రహాన్ని, విశ్రాంత ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ మీసరగండ నాగేంద్రప్రసాద్ శ్రీదేవి దంపతులు జ్ఞాన సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి రెండు విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయురాలుజయలలిత కుమారి, ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, గంగనపల్లి వెంకటరమణ, బోగా వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణ,రవిశంకర్ రెడ్డి, మస్తాన్, తులసీ స్వర్ణలత, గౌరీ, గీతా, రమణమ్మ,జీ.వి.ప్రసాదరావు,పాలేటిసుబ్బరాయుడు,ఆర్.వి. రమణమ్మ, గొంటుముక్కుల వెంకటరమణ, పెంచలయ్య, షాకీర్ హుస్సేన్, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అభిషేకాలు నిర్వహించి, అనంతరం పూజలు చేశారు. అందరికీ ప్రసాదాలను పంచిపెట్టారు.





# శ్రీ సాయిలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంకల్ప హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. అనంతనాగ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫస్ట్ ఎయిడ్ అనేది గాయపడిన లేదా అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన వ్యక్తికి పూర్తి వైద్యసాయం అందే వరకు ప్రాథమికంగా ఇచ్చే చికిత్స. ఇది బాధితుని ప్రాణాలను రక్షించడానికి, స్థితిని నిలుపు కోవడానికి, మరింత ప్రమాదం నుంచి నివారించడానికి ఉపయోగపడుతుంది అని వివరించారు.డాక్టర్ అనంతనాగ్ సిపిఆర్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ గుండెపోటు, ఊపిరితిత్తుల సమస్యలు, మూర్ఛ, రక్తస్రావం, పాము లేదా పురుగు కాటులు వంటి అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించడం ఎంత అవసరమో వివరించారు. సిపిఆర్ చేయడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది అని తెలియజేశారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండటం అత్యవసరం. ఇది తమ కుటుంబ సభ్యులతో పాటు సమాజానికి కూడా ఉప యోగ పడుతుంది అని చెప్పారు.అలాగే ఆరోగ్యంపై శ్రద్ధ తీసు కోవాలని, అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్స ద్వారా బాధితులను కాపాడే ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సిపిఆర్ ప్రాక్టికల్ పద్ధతులు చూపించడమేకాకుండా, వారిచే చేయించి అవగాహన కల్పించారు. డాక్టర్ కె. అనంతనాగ్‌ను కళాశాల తరఫున ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు.ఈ కార్యక్రమంలో ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ ఇంతియాజ్, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ శ్రీ కె. రెడ్డయ్య, విభాగ సభ్యులు గణేష్, హరినాధ, పావని పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుడికి ఆర్థిక సహాయం



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు గ్రామ పంచాయతీలో సుమారు 20 సంవత్సరాలుగా పారిశుద్ధి కార్మికుడిగా పనిచేస్తూన్న మురికి నీటి కాల్వను శుభ్రపరుస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు లక్ష్మయ్య అను వ్యక్తి గాయపడాడని యూనియన్ నాయకులు సమాచారం ఇచ్చిన వెంటనే పంచాయతీ నిధుల్లో ఐదు వేల రూపా యలు లక్ష్మయ్య అనే కార్మికుడికి అంద జేశారు. లక్ష్మయ్యతరపునగ్రామపంచాయతీ యూనియన్ నాయకులు బివి రమణ,వెంకట రమణ ధన్యవాదాలుతెలిపారుకార్యక్ర మంలో పీలేరు శానిటరీఇన్స్పెక్టర్‌నౌషాద్ యూని యన్ రాష్ట్ర అధ్య క్షులు వెంకట్రా మయ్య పీలేరుగ్రామ పంచాయతీయూనియన్ అధ్య క్షులుబివి రమణప్రధానకార్యదర్శి ఓబులయ్య ప్రతాపరెడ్డిసుబ్రమణ్యంకార్మికులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ముఖ్య ఉద్దేశ్యం

– ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ముఖ్య ఉద్దేశ్యం అధికారులు తెలియజేశారు.శనివారం మండలంలోని గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించు కార్యక్రమంలో భాగంగా ఉపయోగంలో లేని ఈ వేస్ట్ - నిర్మూలన,పెరుగుతున్న ఈ వేస్ట్ - ఆరోగ్యం అండ్ పరిసరాలపై దుష్ప్రభావాలు,ఈ వెస్ట్ ను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలన చేయడం వంటి అంశాలపై గ్రామ ప్రజలు, విద్యార్థులకు నాటిక రూపంలో అవగాహ కల్పించారు.ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహణ, మానవహారం,స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్ర మాలు నిర్వహించారు.అలాగే నగర పంచాయతీ కమిషనర్ జి.వి పల్లవి ఆధ్వర్యంలోకార్యక్రమంనిర్వహించారు. మండలపరిషత్ అభివృద్ధిఅధికారి దిలీప్‌కుమార్‌నాయక్,సీఐజీవన్‌గంగనాథ్‌బాబు, ఎం ఈఓరెడ్డిశేఖర్, అకౌంట్‌ఆఫీసర్‌బి.రమాదేవి,హెచ్.ఎం లలిత కుమారి, పాఠశాల ఉపాధ్యాయబృందం,విద్యార్థులు,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు



# దెబ్బతిన్నఅరటి పంటను పరిశీలించిన హార్టికల్చర్ అధికారి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని మాచుపల్లి గ్రామంలో రైతు సుబ్బరాయుడు సాగుచేసిన,3 ఎకరాల అరటి పంట శుక్రవారం సాయంత్రం వాతావరణంలో పెను మార్పులు వల్ల స్తంభించిన ఈదురు గాలుల్లో దెబ్బతిన్న అరటి తోటను శనివారం ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచుపల్లి గ్రామంలో రైతు సుబ్బరాయుడు సాగుచేసిన అరటి పంట 3 ఎకరాలు నేలకు ఒరిగి పోయాయని పంట నష్టం అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని అలాగే మామిడి పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి రైతులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణం

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం జి రెడ్డివారి పల్లి గ్రామపంచాయతీ కొనింక వాళ్ళ పల్లి నందు వేద పండితుల మంత్ర ఉచ్చరణనడుమ మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలఆధ్వర్యంలోఘనంగా సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ బక్కాదులు పెద్ద ఎత్తున పాల్గొని కనులారా సీతారాములకల్యాణాన్ని వీక్షించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం వచ్చిన భక్కాతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే ఘనంగా సీతారాముల గ్రామోత్సవం మంగళ వాయిద్యాలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు



# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి

– ఎమ్మెల్యే షాజహాన్ బాషా,సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రతినెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ హెడ్ క్వార్టర్ నందు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిం చాలని ఆదేశాలు జారీ చేశారు.ఆయన ఆదే శాల మేరకు శనివారం మదనపల్లి పట్టణం మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల ఆధ్వర్యంలో టిటిడి కళ్యాణ మండపం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాం ాశాల వరకు స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీనిర్వహించారు. మదన పల్లి శాసన సభ్యులు ఎం.షాజహాన్ బాషా, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,మున్సిపల్ చైర్ పర్సన్ వి. మానూజా రెడ్డి,తహసీల్దార్ ధనుం జయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర అనే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టిందన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే,ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతు oదన్నారు.కావున ప్రజలు తమ నివాసాల తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అనంతరం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణఆంధ్రప్రతిజ్ఞ నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల,ఆర్పీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొలిమి వీధిలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలోని కొలిమి వీధిలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శానిటరీ ఇన్స్పెక్టర్ బొక్క సంహర్షవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏ సందర్భంగా బ్యానర్ చేత పట్టి వీధిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వచ్ఛంద పాటిస్తే ఆరోగ్యంగా సాధ్యమని అందుకోసం స్వచ్ఛ రాజంపేట దిశగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాల న్నారు. స్వచ్ఛఆంధ్రపాటిస్తే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారనిఇందుకోసమే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛందర కార్యక్రమాన్నిప్రవేశపెట్టారన్నారు. మున్సి పాలిటీ చెందినఅధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ర్యాలీ



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మూడు రోడ్లు కూడలిలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో హరి నారాయణ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ వరకు అధికారులు విద్యార్థులు కూటమి నాయకులు కలిసి ర్యాలీగా వచ్చి మానవహారం పాటించి నినాదాలు చేశారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 3వ శనివారం రోజున 'స్వచ్ఛ ఆంధ్ర'కార్యక్రమంనిర్వహిస్తున్నామని అన్నారు.అనంతరం ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగాముందుగావిద్యార్థులతోప్రతిజ్ఞ, తరగతి గదులు, పాఠశాల ఆవరణ, పరిసరాల పరిశుభ్రత.మొక్కల పెంపకం, నీటి సరఫరా పనులు.చెత్త నిల్వలను శుభ్రపరచి, తిరిగి ఆ ప్రదేశంలో వ్యర్థాలు వేయకుండా మొక్కల పెంపకం.చెత్తను మూడు రకాలుగా వేరు చేసేలా అవగాహన కల్పించారు.కంపోస్ట్ తయారీకి తగు వసతి కల్పనతో పాటు, వర్షపునీటి సంరక్షణకు ఇంకుడు గుంత ఏర్పాటు,పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం ,మరుగుదొడ్ల శుభ్రత బాధ్యత ఆయాలదే అని ఎట్టిపరిస్థితుల్లోనూ విద్యార్థులతోచేయించరాదు అని తెలిపారు. మండలవిద్యాశాఖఅధికారిఎన్ వెంకట రమణ, ప్రధానోపాధ్యా యులు పి కృష్ణారెడ్డి, ఏపీఎం మధుబాబు, తంబళ్లపల్లె నియోజక వర్గ జనసేన ఇన్చార్జ్ పోతుల సాయినాథ్, సర్పంచ్ రహ మత్ బి, కూటమి నాయకులు త్యాగరాజు, సురేష్, కె.వి రమణ, సుదర్శన్, బషీర్,సుబ్బినాయుడు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా జన్మదిన వేడుకలు చేద్దాం





-ప్రతి మండలంలోనూ సంబరాలు అంబరాన్ని అంటాలి

-పార్లమెంట్ వ్యాప్తంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వేడుకలు,,,

-రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు,,

**రాజంపేట,మేజర్ న్యూస్:** టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నాడు పండుగ వాతావరణం లో జన్మదిన వేడుకలు పార్లమెంట్ వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ వ్యాప్తంగా ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు నిర్వహించాలని, విజనరీ నాయకునిగా , అభివృద్ధి ప్రధాతగా, గ్రామ అభివృద్ధి తో పాటు, సంక్షేమంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు భవిష్యత్తును ముందుగానే ఆలోచించి పరిపాలించే గొప్ప నాయకుని జన్మదిన వేడుకలను ప్రతి తమ్ముడు సగవరవంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకగా అన్నదానం తో పాటు అనాధలు అభాగ్యులకు బాసటగా నిలుద్దామని, భవిష్యత్ ఆంధ్ర ప్రదేశ్ ప్రదాత, అమరావతి నిర్మాత వేడుకలను చరిత్రలో నిలిచిపోయేలా జరిపేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త ఆదివారం నాడు జరిగే జన్మదిన వేడుకల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఎంపిడిఓ భానుమూర్తి



**కలికిరి మేజర్ న్యూస్:** స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో భానుమూర్తి రావు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానికమండల, కలికిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో భానుమూర్తి రావు ఆధ్వర్యంలో స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌కు సహకరించాలని అధికారులను, ప్రజలను కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని, గ్రామపంచాయతీ కార్యాలయం నుండి క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో జి అశోక్, సచివాలయం అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

**పీలేరు మేజర్ న్యూస్:** అగ్నిమాపకవారోత్సవాలలో భాగంగా 6వరోజు పీలేరు ప్రాంతీయ వైద్యశాల నందు అన్నమయ్య జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి పి.అనిల్ కుమార్ ఆద్వర్యంలో సుపెరిడెంట్ డా. చంద్రశేఖర్ మరియు పనిచేసే డాక్టర్లు మరియు సిబ్బంది కి హాస్పిటల్ లలో జరిగే అగ్నిప్రమాదములు వాటి నివారణ పద్దతులు పై అవగాహన కల్పించి మరియు గ్యాస్, ఆయిల్, ఎలక్ట్రికల్ ఫైర్ లను ఆర్పుటను ప్రయోగాత్మకంగా డెమో రూపములో చేసి చూపించడమైనది మరియు కరపత్రములు పంచడమైనది. ఏదయిన ప్రమాదం జరిగిన ఎడల అగ్నిమాపక కేంద్రమునకు సమాచారము అందించాలని 101 మరియి 08584 244399, 9963736587 నంబర్లు ఇవ్వడమైనది.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి పి.అనిల్ కుమార్, పీలేరు అగ్నిమాపక కేంద్రాధి కారి యస్. మస్తాన్, కే. నాగి రెడ్డి, జి కృష్ణ మూర్తి,యం. వెంకటేష్, ఏ.రెడ్డి శేఖర్, డి.మహబూబ్ బాష, డి.జాకీర్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీజేవైఎం నాయకులు కుంభకోణం సాయి ఆచారి ఆధ్వర్యంలో ధర్నా

**రైల్వేకోడూరు, మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు స్థానిక టోల్ గేట్ సర్కిల్ వద్ద సోనియా గాంధీ, రాహుల్ గాంధీల నేషనల్ హెరాల్డ్ కుంభకోణాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతాపార్టీ బిజెవైఎం యువమోర్చా నాయకులు కుంభకోణం సాయి ఆచారి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాహుల్‌గాంధీ, సోనియా గాంధీల జిస్టిబొమ్మని దగ్ధంచేసారు, కాంగ్రెస్ అంతాని కి సమయం వచ్చిందని తప్పకుండా జైలు జీవితం గడిపే రోజులు రావచ్చని ఈ నిరసనలో తెలియజేశారు, ఇందులో బీజేవైఎం నాయకులు సాయి ఆచారి స్థానిక బిజెపి మండల అధ్యక్షులు సాయం శ్రీధర్,బాలసుబ్రమణ్యము, కాలప్పగారి రాము, ప్రశాంత్ రెడ్డి, వాక్చర్ల సుబ్బారావు, జోగినేని సుబ్బారావు, శివరాజు, దినేష్, సాయి, నరసింహా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# అధిష్టాన నిర్ణయము శిరోధార్యం

-టిడిపి క్రమ శిక్షణ గల పార్టీ,,,,

-అంతర్గత సమస్యలు ఉంటే అంతర్గతం గా చర్చించుకోవాలి,,,

-అలసికట్టుగా వైసిపి అరాచకాలపై పోరాడాలి,,,

**రాజంపేట, మేజర్ న్యూస్:** అధిష్టానం ఆదేశాలే తమకు శిరోధార్యం అని, టిడిపి క్రమశిక్షణ గల పార్టీ అని, ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తయారుచేసిన పార్టీలో తాము పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని,టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలంలోనూ ఘనంగా నిర్వహించుకుందామని రాజంపేట నియోజకవర్గ టిడిపి మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు తెలియజేశారు. శనివారం రాజంపేట నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మండలం అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ ఏమి ఆదేశిస్తే అదే పాటిస్తామని, తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణగల పార్టీ అని, పార్టీలో ఉన్న సామాన్య కార్యకర్తలు కూడా గొప్ప నాయకులుగా ఎదిగిన చరిత్ర ఉందని, ఎవరికైనా ఇబ్బందులు ఉన్నా, సమస్యలు ఉన్న, అభ్యంతరాలు ఉన్న అంతర్గతంగా అధిష్టానం వద్ద పరిష్కరించుకోవచ్చని, అంతేగాని సోషల్ మీడియాలో పార్టీ ప్రతిష్టను అగౌరవ పరిచేలా వ్యవహరించవద్దని, ఇప్పటికే గత వైకాపా ప్రభుత్వంలో కార్యకర్తలు నలిగిపోయి ఉన్నారనీ,తాము పార్టీ కి విధేయులమని, ప్రతి మండలంలోనూ పార్టీ సానుభూతిపరులకే న్యాయం జరుగుతుందని, ఎవరైనా పార్టీ ఆదేశాలపైనే పనిచేయాలని, తాము కూడా అలాగే పని చేస్తామని వారు తెలియజేశారు. కలసికట్టుగా పనిచేసి వైసీపీ అరాచకాలపై పోరాడాలని, టిడిపిని బలహీనపరిచేలా వ్యవహరించవద్దని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాజంపేట రూరల్ అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, రాజంపేట టౌన్ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,సిద్ధవటం అధ్యక్షులు మోహన్ రెడ్డి,ఒంటిమిట్ట అధ్యక్షులు గజ్జల నరసింహ రెడ్డి,నందలూరు అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,సుండుపల్లి అధ్యక్షులు రెడ్డప్ప, వీరబల్లి అధ్యక్షులు భానుగోపాల్ రాజు,క్లస్టర్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతికి ఘన నివాళులు



**నందలూరు మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా అరవపల్లి లోని స్థానిక బచ్చు భవన్ నందు లచ్చన్న చిత్రపటానికి మాలలు వేసి వారి పోరాటాలను స్మరించుకొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బచ్చు జయభాస్కర్ రావు లచ్చన్న విలువలతో కూడిన రాజకీయాలను నడిపి ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిన పిదప కూడా అనేక పర్యాయములు శాసనసభ్యుడిగాను మరియు రాష్ట్ర మంత్రిగా కూడా వ్యవహరించి ప్రజా సమస్యలపై అధికారపక్షంలో ఉన్న తానే ప్రతిపక్షంగా వ్యవహరించి పోరాటాలు నడిపి ప్రజల మన్ననలు పొందిన మహనీయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా లయన్ మన్నెం రామ మోహన్ మాట్లాడుతూ.. సర్దార్ గౌతు లచ్చన్న బ్రిటిష్ వారి నిర్బంధాలకు ఎదురు తిరిగి, సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో వారిపై ఉద్యమించి పలుమార్లు జైలుకు వెళ్లడం జరిగింది. తదుపరి ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికవటమే కాకుండా.. ఒక పర్యాయం శ్రీకాకుళం నుండి ఎంపీగాను మరియు ఎమ్మెల్యే గాను రెండింటికి ఎన్నికవ్వడం జనంలో వారికున్న ఆదరణకు తార్కాణం అని తెలియజేశారు.దేశంలోనే వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం తో పిలువబడిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న గారని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కుర్రా మణి యాదవ్,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి నరసింహులు, కొత్తపల్లి రాజాచారి,గంధం గంగాధర్,బండారు రెడ్డి శేఖర్,గుండు సురేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన తెట్టు శ్రీపాలేటి గంగమ్మ జాతర

– భక్తులు,ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయధర్మకర్త పూజారి అంజి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం,తెట్టు గ్రామం నందు వెలసిన శ్రీపాలేటి గంగమ్మ తల్లి జాతర అట్టహాసంగా ముగిసింది. 19వ తేదీ పగలు తిరుణాలకు భక్తులు పోటెత్తారు.గ్రామ దేవత జాతరకు వేలాదిగా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ ధర్మకర్త పూజారి అంజి తెలియజేశారు.జాతరను దిగ్విజయంగా జరగడాని సహకరించిన పోలీస్ శాఖ,విద్యుత్ శాఖ,రెవెన్యూ శాఖ,పంచాయితీ శాఖ మరియు కురబలకోట మండల డెవలప్మెంట్ అథారిటీ శాఖల ఉద్యోగస్తులందరికి పూజా అంజి పూజారి రమణ కృతజ్ఞతలు తెలియజేశారు.శనివారం రోజున నాలుగు గంటల నుండి కల్లిపాటు కార్యక్రమం మండ్యంవారిపల్లి భక్తాదులచే జరిపించారు.తదుపరి అమ్మవారిని తెట్టు హరిజనవాడ తెట్టులో నందు రాత్రి ఊరేగింపు జరుపబడినది.గుడి దగ్గర మూడవ రోజు అన్న సంతర్పణ కార్యక్రమం జరిగిందని తెలియజేశారు. విధంగా గుడిని విద్యుత్ అలంకరణతో డెకరేట్ అన్ని పనులందు సహాయం అందించినందుకు ఎండ్ ఫెరోజ్ సప్లయర్స్ వారికి పూజారివారి కుటుంబ సభ్యులందరూ ధన్యవాదాలు తెలియజేశారు.

## చిరుతపులి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

– పొన్నిటిపాళ్యం రైతులను బేషరతుగా విడుదల చేయాలి – వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** అటవీ ప్రాంతాల్లో వేటగాళ్ళు ఉచ్చులు ఏర్పాటు చేస్తుంటే అటవీ అధికారులు నిద్రపోతున్నారా, అటవీ శాఖ అధికారుల వైఫల్యం వల్లే చిరుతపులి మృతి చెందితే రైతు అక్రమ కేసులు పెట్టి వేదిస్తుంటే కూటమి ప్రభుత్వం ఏమి చేస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మదనపల్లె మండలం,పొన్నుటిపాళ్యం వద్ద చిరుతపులి మృతి ఘటన విచారకరమన్నారు.వేటగాళ్ల వేసిన ఉచ్చుకు చిక్కుకున్న పులిని రక్షించడానికి అధికారులకు గ్రామస్థులు సహకరించిన రైతులపై కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇప్పటికే ముగ్గురు రైతులను అరెస్టు చేయడమే కాకుండా మరో నలుగురు రైతులను అదుపులోకి తీసుకోవడాన్ని ఆయన తప్పుపట్టాడు. గ్రామస్థులు ఏకపక్షంగా అరెస్టులను అడ్డుకున్న వినకుండా అరెస్టు చేయడం జరిగిందని,దీనిపై అటవీ శాఖ మంత్రి స్పందించాలని కోరారు.సంబంధిత అటవీ అధికారులు తరచు గ్రామాలలో తిరిగి వన్యప్రాణులపై అవగాహన కల్పించాలన్నారు.రైతులు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి పంటలు సాగు చేస్తే వాటి సంరక్షణ కోసం రైతుల నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇదే సమయంలో వన్యప్రాణులు నీటి కోసం పొలాల వైపు వస్తున్నాయి.అయితే అటవీ ప్రాంతాల్లో అధికారులు తరచు తిరిగి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది.అకారణంగా అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.చిరుత మరణంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని,అటవీ శాఖ అధికారుల వైఫల్యంవల్లనేఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం బేషరతుగా రైతులను విడుదల చేయించా లని,అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు.రైతులు పక్షనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చిపిల్లి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిస్ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది

– వై.రవీంద్ర ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం – ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెస్పీ జాతీయ నాయకులు నరేంద్ర బాబు మాదిగ





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణను అమలు చేసి,59 ఎస్సీ ఉపకులాలకు జనాభా దమాషా ప్రకారం న్యాయం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో తేవడంతో ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై.రవీంద్ర మాదిగ ఆధ్వర్యంలో మదనపల్లె పట్టణం,కుమారపురం నందు ఎమ్మార్పిస్,ఎమ్మెస్పీ నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి,కేక్ కేక్ కట్ చేసి,బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎస్పీ జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర బాబు మాదిగ,జిల్లా అధ్యక్షులు వై.రవీంద్ర మాదిగ,ఎంఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి ఆరేటి వాసు మాదిగలు వేర్వేరుగా మాట్లాడుతూ 70 సంవత్సరాల మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికై 30 ఏళ్లు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పిఎస్ చేసిన పోరాటం, స్వాతంత్రోద్యమం తర్వాత అంతటి గొప్ప ఉద్యమంగా నిలిచిందని అభివర్ణించారు.ఎన్నో సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ విజయం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు తపన,ఇచ్చిన మాటకి కట్టుబడి ఉండాలనే నిజాయితీ,నిబద్ధత ఉందన్నారు.అలాగే ఈ దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఒక కుల సంఘం పెట్టిన సమావేశంలో ప్రపంచంలోనే అత్యంత బలమైన నాయకుడుగా నిలిచిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా రావడం,సుప్రీంకోర్టులో వర్గీకరణ అండగా అఫిడవిట్ దాఖలు చేయడంతోనే సుప్రీం కోర్టులో గెలిచామని,అందుకు కర్త,కర్మ,క్రియగా వ్యవహరించిన మోడీనే కారణమని,ఎంతో గొప్ప మనసు మోడీ, చంద్రబాబులకు వుంది కాబట్టే అత్యంత పేదవర్గాలకు ఇలా అండగా నిలిచారని కొనియాడారు.ఎస్సీ వర్గీకరణ అండగా నిలిచిన మోడీ,చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ స్ఫూర్తితో పేద వర్గాల కోసం ఆరోగ్యశ్రీ,వికలాంగుల, వృద్ధుల, వితంతువుల ఉద్యమాల వలె మరిన్ని ఉద్యమాలకు సిద్ధపడుతామనితెలిపారు.అదేవిధంగా 10 రోజులపాటు మాదిగల నివసిస్తున్న ప్రాంతాల్లో ఏబిసిడి వర్గీకరణ విజయోత్సవ సంబరాలు జరుపు కుంటున్నట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నియోజకవర్గఇంచార్జి మోపూరి మనోహర్, కౌన్సిలర్ ప్రసాద్ బాబు,ఎంఎస్పీ పట్టణ ఇంచార్జి వై.రాజా,ఎమ్మార్పిఎస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి వేణు,ఎంఎస్పీ మండల నాయకులు శ్రీరాములు, సుధాకర్,నాగన్న, డేగాని నరసింహులు,శేఖర్,ఎమ్మార్పిస్ నాయకులు పవన్,మనోజ్ లతోపాటుఎమ్మార్పిస్ యువసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో ఎమ్మార్పిస్ ఏ,బీ,సీ,డి వర్గీకరణ సంబరాలు

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పిస్ జాతీయ నాయకులు నరేంద్ర బాబు మాదిగ

**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణను అమలు చేసి,59 ఎస్సీ ఉపకులాలకు జనాభా దమాషా ప్రకారం న్యాయం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో తేవడంతో బి.కొత్తకోట జ్యోతిచౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు భవాని వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి సంబరాలుచేసుకున్నారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎంఎస్పీ జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర బాబు మాదిగహాజరయ్యారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికై30ఏళ్లుమంద కృష్ణ మాదిగ నాయ కత్వంలో ఎమ్మార్పిఎస్ చేసిన పోరాటం,స్వాతంత్రోద్యమం తర్వాత అంతటి గొప్ప ఉద్యమంగా నిలిచిందని అభివర్ణించారు. ఎన్నో సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ విజయం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు తపన,ఇచ్చిన మాటకి కట్టుబడి ఉండాలనే నిజాయితీ, నిబద్ధత ఉందన్నారు.అలాగే ఈ దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఒక కుల సంఘం పెట్టిన సమా వేశంలో ప్రపంచం లోనే అత్యంత బలమైన నాయకుడుగా నిలిచిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా రావడం, సుప్రీం కోర్టులోవర్గీకరణఅండగాఅఫిడవిట్ దాఖలు చేయడంతోనే సుప్రీంకోర్టులోగెలిచామని,అందుకుకర్త,కర్మ,క్రియగా వ్యవహరించినమోడీనేకారణమని,ఎంతోగొప్ప మనసు మోడీ, చంద్రబాబులకువుందికాబట్టేఅత్య ంత పేదవర్గాలకు ఇలా అండగానిలిచారనికొనియా డారు.ఎస్సీ వర్గీకరణ అండగా నిలిచిన మోడీ,చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేకంగాధన్యవాదములుతెలిపారు.అదేవిధంగా10రోజు లపాటు మాదిగలనివసిస్తున్నప్రాంతాల్లోఏబిసిడి వర్గీకరణ విజయోత్సవసంబరాలు(జరుపుకుంటున్నట్లువారు వెల్లడిం చారు పెద్ద ఎత్తునఎమ్మార్పీఎస్,ఎంఎస్పీనాయకులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలి : సిఐటియు డిమాండ్

**ఉపాధి కూలీల రేటు 600కి పెంచాలి - వేసవి అలవెన్స్.30% పునరుద్ధరించాలి - కూలి బకాయిలు చెల్లించాలి**



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు మండలం, ఉర్లగడ్డ పోడు పంచాయతీ లో జరుగుతున్న ఉపాధి హామీ కాలవ పనులను శనివారం, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, మండల కోశాధికారి కర్రతోటి హరి నారాయణ, పనులను, పరిశీలించారు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ పంచాయతీలో దాదాపు 300 మంది పైగా పనులు చేస్తున్నారు అన్నారు. ఉపాధి కూలీ, రోజుకు 250 కంటే ఎక్కువ రావడం లేదన్నారు, దీన్ని కనీసం 600 రూపాయలకు పెంచాలన్నారు. గతంలో వేసవిలో 30% కూలి పెంచి ఇచ్చే వారిని, గత ప్రభుత్వంలో దీన్ని రద్దు చేశారని, తిరిగి పునరుద్ధరించాలని కోరారు. వేసవిలో, మజ్జిగ గాని, మంచినీళ్లు గాని, ఓరాసస్, కానీ ఇవ్వక పోవడం అన్యాయమన్నారు. పని ప్రదేశాల్లో దెబ్బలు తగిలితే, కనీసం ఫస్ట్ ఎయిడ్, వైద్యం లేదన్నారు. తేలు కుట్టిన, లక్ష్మమ్మకు, ఇంతవరకు ఇన్సూరెన్స్ డబ్బులు లేవన్నారు. 14వారాల నుండి కూలి బకాయిలు చెల్లించ లేదన్నారు. దీనివల్ల అందరూ ఇబ్బంది పడుతున్నారు అన్నారు. తక్షణం చెల్లించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు, పంచాయతీకి 30, ఫారం ఫండ్స్ పనులు, రైతు పొలాల్లో చేయాలని టార్గెట్ ఇచ్చారని, ఈ గుంతలకు, రైతులు అంగీకరించడం లేదని, దీనికి అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లకు సోకాస్ నోటీసి ఇచ్చి తొలగిస్తామని చెబుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు ఉపయోగపడే, పొలాల్లో తోటల్లో రాళ్లు ఏరడం, గట్లు వేయడం, చెరువు మట్టి తోలడం, లాంటి పనులు పెట్టాలని రైతుల కోరుతున్నారన్నారు. ఉపయోగం లేని పనులు, రైతులకు ఆ గుంతల వల్ల, సాగుకు ఇబ్బంది ఉందని తెలిపారు. ఈ సమస్యలపై ఆందోళన చేస్తామని, ఉపాధి కార్మికులు పోరాటాలు కు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

**టిడిపి నాయకులు గజ్జల నరసింహారెడ్డి**



**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్** : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునవ్యాంధ్రప్రదేశ్ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఒంటిమిట్ట టౌన్ కోదండ రామస్వామి ఆలయ వెనుక భాగంలో జెండా బండ వద్ద ఆదివారం ఉదయం , 10 గంట లకు కేక్ కటింగ్‌చేసివేడుకలనుఘనంగానిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి తెలియజేశారు కేక్ కటింగ్ అనంతరం 12 గంటలకి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. టిడిపి నాయకులు, కార్యకర్తలు, , యూనిట్ ఇంచార్జ్ లు,బూత్ ఇంచార్జ్ లు, పార్టీ అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పరిసరాల పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష

**- కురువంక సర్పంచ్ పసుపులేటి చలపతి వెల్లడి**




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం నాడు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని కురువంక నందు నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి సర్పంచ్ పసుపులేటి చలపతి ముఖ్య అతిథిగా హాజరై స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.మురుగునీటి కాలువలను శుభ్రంగా చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి కుటుంబం ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నట్లయితే రోగాలు అనేవి రావన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు.పంచాయతీ నందు ఎక్కడ అసౌకర్యంగా ఉన్న మాదృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటా మన్నారు.ఇప్పటికే పంచాయతీ నందు మురుగునీటి కాలువలను పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రపరచడం జరిగిందన్నారు.చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ నందు ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలో మాత్రమే వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు,పారిశుద్ధ్య కార్మికులు,సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

**- అధికారులు తమ తప్పును రైతుల మీద నెట్టడం సరికాదు**

**- మాజీ సైనికులు సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మాజీ సైనికుల సంఘం మదనపల్లె డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల పొన్నీటిపాలెంలో చిరుత పులి మృతి చెందడం దురదృష్టకర మన్నారు.పులులు రాత్రి వేళల్లో 30 కిలో మీటర్లు సంచారిస్తాయని,జంతువులు ఉన్న చోట,రోడ్డు పనులు శబ్దాలు వచ్చినపుడు వేరే చోటకు వెళుతాయన్నారు.పులి ఒక రోజు ఆహారం తీసుకుంటే వారం రోజులు తినదన్నారు.మనుషులు మీద దాడీ చేయదన్నారు. గొర్రెలు,పశువులు మీద మాత్రమే దాడి చేస్తుందన్నారు.పగలు గుహలో ఉంటుందని,రాత్రి సంచారం చేస్తుందని పులికి మత్తు ఇంజక్షన్ 100 మీటర్ల దూరం ఉంటే తుపాకీ 30 మీటర్ల దూరం ఉంటే పిస్తోల్ వైద్యులు సహాయంతో ఇవ్వాలన్ని,కొన్నిసార్లు మోతదు ఎక్కువయితే పులి చనిపోయే ప్రమాదం ఉందన్నారు.కానీ పొన్నూటి పాలెంలో ఉచ్చులో ఉన్న పులిని అధికారులు ఎందుకు కాపాడలేక పోయారని ప్రశ్నించారు.వారి దగ్గర సరైన సామాగ్రి లేక పులికి ఏమైనా అయినచో తమ ఉద్యోగం పోతుందని రైతుల మీద 1972 యాక్ట్ ఉయోగించారని అర్థమవుతోందన్నారు.